## అధ్యాయము 1

# దహన బలులు

ప్రత్యక్ష గుడారం యొక్క స్థాపన మరియు "ప్రభువు యొక్క మహిమ" తో నిండినప్పుడు అది దేవునిచే ఆశీర్వదించబడినది అని తెలుపుటతో నిర్గమకాండము ముగించబడెను (నిర్గమ. 40:34). అప్పుడు అక్కడ ఆరాధికులు చేయవలసిన అర్పణలను గూర్చిన ఆదేశాలతో లేవీయకాండము ప్రారంభమవుతుంది.

ప్రత్యక్ష గుడారము యొద్ద చేయవలసిన ఐదు[1] విధములైన అర్పణలను గూర్చి లేవీయకాండము యొక్క మొదటి ఏడు అధ్యాయాలు వివరిస్తాయి: దహన బలులు (1:1-17; 6:8-13), ధాన్య నైవేద్యములు (2:1-16; 6:14-23), సమాధానార్థమైన బలులు (3:1-17; 7:11-36), పాపపరిహారార్థ బలులు (4:1-5:13; 6:24-30), మరియు అపరాధ పరిహారార్థ బలులు (5:14-6:7; 7:1-7).[2] పుస్తకంలోని ఈ విభాగాన్ని ఒక భాగముగా భావించినట్లు దాని చివరి వచనాల నుండి స్పష్టంగా తెలుస్తుంది:

> ఇది దహన బలిని గూర్చియు అపరాధ పరిహారార్థపు నైవేద్యమును గూర్చియు పాపపరిహారార్థపు బలిని గూర్చియు అపరాధ పరిహారార్థ బలిని గూర్చియు ప్రతిష్ఠితార్పణమును గూర్చియు సమాధాన బలిని గూర్చియు చేయబడిన విధి. ఇశ్రాయేలీయులు యెహోవాకు అర్పణములను తీసికొని రావలెనని సీనాయి అరణ్యములో ఆయన ఆజ్ఞాపించిన దినమున యెహోవా సీనాయి కొండమీద మోషేకు ఆలాగుననే ఆజ్ఞాపించెను (7:37, 38).

ఈ ఆజ్ఞలు ఎప్పుడు ఇయ్యబడినవి? "ఇశ్రాయేలీయులు యెహోవాకు అర్పణములను తీసికొని రావలెనని సీనాయి అరణ్యములో ఆయన ఆజ్ఞాపించిన దినమున [యెహోవా] సీనాయి కొండమీద మోషేకు ఆలాగుననే ఆజ్ఞాపించెను," అని లేవీయకాండము 7:38 చెప్పుచున్నది. స్పష్టంగా, ప్రత్యక్షపు గుడారపు పని సంపూర్తి చేయబడిన వెంటనే, తన ప్రజలు ఆయనను అక్కడ ఆరాధించవలెనని యెహోవా కోరుట ప్రారంభించిన సమయములోనే ఆజ్ఞలు ఇయ్యబడినవి.[3] బహుశా, ఈ నియమాలు లేవీయకాండము 8 మరియు 9లో వివరించబడిన యాజకత్వపు ప్రతిష్ఠతకు ముందు వెల్లడి చేయబడినవి.

అవి ఎందుకు ఇయ్యబడినవి? వారు వివరించే అర్పణలను పరిచయం చేయుటకు మరియు నిర్వచించుటకు ఈ ఆజ్ఞలు ఉద్దేశింపబడలేదు. ప్రజలతో దేవుని యొక్క వ్యవహారాలు ప్రారంభమైనప్పటినుండి వివిధ అర్పణలు చేయబడినవి. కయీను మరియు హేబేలు యెహోవాకు అర్పణలు తెచ్చిరి (ఆది. 4:1-16), దహన బలులతో

నోవాహు యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించెను (ఆది. 8:20-22), మరియు యాకోబు బలులను అర్పించెను (ఆది. 31:54; 46:1). లేవీయకాండములో ఆజ్ఞలు ఇయ్యబడక ముందే, "దహన బలులను" మరియు "సమాధానార్థమైన బలులను" గూర్చి బైబిలు మాట్లాడుచున్నది (ఆది. 8:20; 22:2; నిర్గమ. 10:25; 20:24; 24:5). "క్రొత్త ఆజ్ఞ"ను ప్రదర్శించుటకు బదులు, లేవీయుల ఆజ్ఞలు గుడారంలోని అర్పణలను క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించబడినాయి. గుడారము యొద్ద బలులను అర్పించుట అనునది ఇశ్రాయేలీయులకు తప్పనసరి చేయబడెను అనునది మరింత ప్రాముఖ్యమైయుండవచ్చును. "సీనాయి అరణ్యములో ఇశ్రాయేలీయులు యెహోవాకు అర్పణములను తీసికొని రావలెనని యెహోవా ఆజ్ఞాపించెను" అని లేవీయకాండము 7:38 స్పష్టంగా చెప్పుచున్నది. "బలి అనునది దేవుడు స్వయంగా కోరిన విషయం, ఎందుకనగా బలి అనేది దేవుని స్వంత స్వభావంతో సంబంధాన్ని కలిగియుంది" అనునది "బైబిలు యొక్క ఒప్పందం" అని George A. F. Knight చెప్పారు.[4]

నియమాలు ఎవరికి ఉద్దేశించబడినవి? పూర్వకాలము నుండి, లేవీయకాండము అనునది "యాజకులకు చేపుస్తకంగా" లేదా "యాజకులకు సూచనలుగల చిన్న పుస్తకంగా" పరిగణించబడినది.[5] ఈ నియమాలకు ప్రాథమిక ప్రేక్షకులు గుడారము యొద్ద అర్పించబడిన బలులకు బాధ్యులైన యాజకులకని స్పష్టంగా తెలుస్తుంది. ప్రతీ ఇశ్రాయేలీయుడు అర్పణలను గూర్చిన నియమాలను తెలుసుకోవలసిన అవసరమున్నది, కాబట్టి చట్టం యొక్క విషయం వారికి ఉద్దేశించబడినది. Clyde M. Woods అదే ఆలోచనను వ్యక్తం చేశారు: "లేవీయకాండములో చెప్పుచున్న విషయాలు ప్రత్యేకముగా యాజకులకు ప్రాముఖ్యమైనప్పటికి, వారు అర్పణలను తెచ్చునప్పుడు వారు ఏమి చేయవలనో అని తెలుకోవాలని అవసరమున్న ప్రతీ ఇశ్రాయేలీయునికి అది సంబంధించినది."[6] ఈ అర్పణలను గూర్చిన దేవుని యొక్క విధులను ప్రజలకు బోధించవలసిన బాధ్యత యాజకులకు కలదు (10:11).

విధుల యొక్క మూలాన్ని సూచించిన తరువాత, గొర్రెల మరియు పశువుల మంద నుండి అర్పించే దహన బలులను గూర్చి 1వ అధ్యాయం సూచనలను ఇస్తుంది.

## విధుల యొక్క మూలం (1:1, 2)

**1యెహోవా మోషేను పిలిచి ప్రత్యక్షపు గుడారములోనుండి అతనికీలాగు సెలవిచ్చెను. 2నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - మీలో ఎవరైనను యెహోవాకు బలి అర్పించునప్పుడు, గోవులమందలోనుండిగాని గొర్రెల మందలోనుండిగాని మేకల మందలోనుండిగాని దానిని తీసికొని రావలెను.**

విధుల యొక్క మూలం దేవుడేనని పుస్తకం యొక్క ప్రారంభం స్పష్టం చేస్తున్నది.

**వచనము 1.** హెబ్రీలో, "మరియు" అనే సముచ్చయముతో ఈ పుస్తకం ప్రారంభమవుతున్నది (KJV చూడండి), ఇది నిర్గమకాండములో ఉన్న వివరణ యొక్క కొనసాగింపును సూచిస్తుంది. అప్పుడు మోషేను ప్రజలతో మాట్లాడమని చెప్పుచు దేవుడు **మోషేతో** మాట్లాడుట ద్వారా మొట్టమొదటి వచనం పుస్తకం మొత్తానికి

క్రమమును ఏర్పాటుచేసింది. మరలా మరలా, ఇశ్రాయేలు యొక్క జీవితమును మరియు మతాన్ని పాలించే శాసనం యొక్క మూలం దేవుడేనని, మరియు అందువలన మోషే ద్వారా దేవుడు ఆయన ఆజ్ఞలను ఇచ్చెనని లేవీయకాండము పేర్కొంటుంది.[7] మోషేకు దేవుని యొక్క ప్రత్యక్షత ద్వారా లేవీయకాండము యొక్క ఆజ్ఞలు ఉద్భవించాయన్న విషయాన్ని తిరస్కరించువారు ఈ స్పష్టమైన ప్రకటనలను తిరస్కరించిరి.

**ప్రత్యక్షపు గుడారములో** నుండి దేవుడు మోషేతో మాట్లాడెను, ఇది గుడారమునకు మరొక గుర్తింపు.[8] "ప్రత్యక్షపు గుడారము" అను పదము దాని నిర్మాణాన్ని సూచిస్తుంది. అది ఒక "డేరా," మోసికొనిపోగల నిర్మాణము. "సమాపేశపు గుడారము" అను వాక్యము దాని పనిని సూచిస్తుంది: అది దేవుని యొక్క ప్రజలు కలుసుకునే స్థలము (ఉదాహరణకు, "పరిశుద్ధ సమాపేశాలలో"), మరియు, ప్రత్యేకముగా దేవుడు తన ప్రజలను కలుసుకునే స్థలము. ప్రత్యక్షపు గుడారము అనునది ప్రజలను ఏర్పరుచుటకు దేవుడు మోషేతో ఆయన వాక్కులను మాట్లాడిన స్థలమని ఈ సందర్భములో ఉద్ఘాటన ఉన్నట్లు తెలుస్తుంది.

**వచనము 2.** దేవుడు క్రొత్త మరియు వేరే విధమైన మతపరమైన కార్యకలాపాన్ని చర్చించుటలేదని ఈ వచనపు ఆదేశాలు సూచిస్తున్నాయి. ఇలా చెప్పుట ద్వారా ఆయన ప్రారంభించెను, **మీలో ఎవరైనను యెహోవాకు బలి అర్పించినప్పుడు . . .** వారు అర్పణలు తెచ్చునని ఆయనకు తెలుసు; దానిని సరిగ్గా ఎలా చేయాలో చెప్పాలని ఆయన కోరుకొనెను. ఆయనను ప్రీతిపరచుటకు వారి అర్పణలను ఎలా చేయాలో వారికి వివరించును. **అర్పణ** అను పదము హెబ్రీ పదమైన קָרְבָּן (*కోర్బన్*), అనగా దేవుని "సమీపమునకు తీసుకురాబడినది" అనుదానిని అనువదిస్తుంది. ఇది "బలిపీఠం మీద 'బలి'గా ఉండాలి" లేదా "కేవలం ఇది పరిశుద్ధ స్థలంలో ఉపయోగించుకొనవలసినదిగా ఉంది" అనుదానిని సూచింపవచ్చు.[9]

## దహన బలి గోవుల మందలోనిదైయుండాలి (1:3-9)

**[3]అతడు దహనబలిరూపముగా అర్పించునది గోవులలోనిదైనయెడల నిర్దోషమైన మగ దానిని తీసికొనిరావలెను. తాను యెహోవా సన్నిధిని అంగీకపబడునట్లు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు దానిని తీసికొని రావలెను. [4]అతడు దహనబలిగా అర్పించు పశువు తలమీద తన చెయ్యినుంచవలెను, అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగునట్లు అది అతని పక్షముగా అంగీకరింపబడును. [5]అతడు యెహోవా సన్నిధిని ఆ కోడెదూడను వధించిన తరువాత యాజకులైన అహరోను కుమారులు దాని రక్తమును తెచ్చి ప్రత్యక్షపు గుడారము ఎదుటనున్న బలిపీఠముచుట్టు ఆ రక్తమును ప్రోక్షింపవలెను. [6]అప్పుడతడు దహనబలిరూపమైన ఆ పశుచర్మమును ఒలిచి, దాని అవయవములను విడదీసిన తరువాత [7]యాజకుడైన అహరోను కుమారులు బలిపీఠము మీద అగ్నియుంచి ఆ అగ్నిమీద కట్టెలను చక్కగా పేర్చవలెను. [8]అప్పుడు యాజకులైన అహరోను కుమారులు ఆ అవయవములను తలను క్రొవ్వును బలిపీఠము మీదనున్న అగ్నిమీద కట్టెలపైని చక్కగా పేర్చవలెను. దాని అంత్రములను కాళ్లను నీళ్లతో కడుగవలెను. [9]అది**

**యెహోవాకు ఇంపైన సువాసనగల దహబలియగునట్లు యాజకుడు దానినంతయు బలిపీఠము మీద దహింపవలెను.**

మొదటి విధమైన అర్పణ "గోవులమందలో నుండి అర్పించే దహన బలిగా" వివరించబడింది - మరియొక పదంలో, వారి పశువుల మందలో నుండి. ఈ వాక్యభాగము మరియు దాని తరువాత ఉన్నవి, సూచనల జాబితాను "ఎలా" అని చదువుతుంది. ఈ సూచనల యొక్క మొదటి భాగం ప్రధానంగా అర్పణ తెచ్చిన వ్యక్తికి వర్తిస్తుంది (1:3-6); రెండవది, అర్పణను వాస్తవంగా బలిపీఠంపై పెట్టే యాజకులకు వర్తిస్తుంది (1:7-9).

**వచనములు 3-6. దహన బలి** అనగా బలిపీఠంపై అగ్నిచే దహనం చేయబడిన దహన బలి, అది ప్రత్యక్షపు గుడారమునకు ఎదుట నిలబడి యుంటుంది. "దహన బలికి" హెబ్రీ పదము עֹלָה ( *ఓలహ్*), ఇది "పెరుగుదల లేదా ఆరోహణమును సూచిస్తుంది." ఈ పదము ఉపయోగించబడినది, ఎందుకనగా "ఆ జంతువు పూర్తిగా అగ్నిలో కాల్చబడి మరియు పొగలో యెహోవా యొద్దకు చేరుతుంది."[10]

దహనబలిని తెచ్చుటలో గల ఉద్దేశము 3 మరియు 4వ వచనాలలో చెప్పబడినది. ఈ విధమైన అర్పణ స్వచ్ఛందమైనది, కాబట్టి సూచనలు అయితే అనుదానితో ప్రారంభమవుతాయి మరియు ఏ పదము "తప్పనిసరి" అను అర్థము లేదు; ఇది ఒక స్వచ్ఛందమైన అర్పణ. అయినప్పటికీ, అర్పణ చేయడంలో ఆరాధికుడి యొక్క లక్ష్యమేమనగా, **తాను యెహోవా సన్నిధిని అంగీకరింపబడవలెను** మరియు ఆ బలి **అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగునట్లు అది అతని పక్షముగా అంగీకరింపబడవలెను.** "ప్రాయశ్చిత్తము" כָּפַר (*కిప్పర్*) అను హెబ్రీ పదము యొక్క ఒక రూపమును అనువదిస్తుంది, ఇది సాధారణంగా "కప్పుట" ("పాపాలను కప్పుట") అను అర్థమిస్తుంది. అయినప్పటికీ, ఆ పదమును "విమోచనా క్రయధనం" లాంటి అర్థమునిచ్చు దానివలె చూచుట ఉత్తమమైనది. బలియర్పించు వ్యక్తికి జంతువు ఒక విమోచనగా, లేదా ప్రత్యామ్నాయంగా ఇవ్వబడిందని ఇది సూచిస్తుంది.[11] CEV యొక్క వదులైన అనువాదం ఈ ఆలోచనను చక్కగా అందిస్తుంది: "మీ పాపాలను తీసివేయుటకు మీ జంతువును నేను బలిగా అంగీకరించెదను."

**గోవుల మందలోనుండి** దహనబలిని తెచ్చుటకు సూచనలు ఏడు మెట్లను కలిగియుంది, దీనిలో ఎక్కువ భాగం అర్పణ అర్పించే వ్యక్తి ఏమి చేయాలో అనునది నొక్కి చెప్పబడింది.

మొదటిగా, బలి అర్పించువాడు **నిర్దోషమైన మగదానిని** ఎన్నుకొనవలెను (1:3). యెహోవాకు బలి అర్పించుటకు ఏర్పరచబడిన ఎద్దు మంచి స్థితిలో ఉండినదై, అనారోగ్యం లేదా గాయపడిన జంతువై ఉండకూడదు.

రెండవదిగా, "యెహోవా సన్నిధిని అది అంగీకరింపబడునట్లు" **ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము యొద్ద** అర్పణచేయు వ్యక్తిచే ఆ ఎద్దు అర్పణ చేయబడవలెను (1:3). బహుశా దీనిలో ఉన్న ఉద్దేశము ఏమనగా లోపములను పరీక్షించు యాజకులకు దీనిని చూపవలెను; వారు ఏమి కనుగొనకపోతే, అప్పుడు అది అంగీకరింపబడును.

మూడవదిగా, ఇశ్రాయేలీయుడు "తన నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగునట్లు

. . . అంగీకరింపబడునట్లు," **పశువు తలమీద తన చెయ్యినుంచవలెను** (1:4). బలిని అర్పించు వ్యక్తి పశువు తలమీద తన చెయ్యినుంచుట అనుదానికి ప్రాముఖ్యత వాక్యభాగంలో పేర్కొనబడలేదు. ఇది పాపములను మనుషుల నుండి మృగంలోనికి సంకేత బదిలీని కలిగియున్నట్లు కనిపిస్తుంది; అప్పుడు బలి అర్పించువాని యొక్క పాపముల కొరకు చంపబడిన పశువు ప్రాయశ్చిత్తం చేయబడుతుంది.

నాల్గావదిగా, తరువాత బలి అర్పించువాడు ఆ కోడెదూడను **యెహోవా సన్నిధిని** వధింపవలెను (1:5). మరలా, నిస్సందేహముగా ప్రత్యక్షపు గుడారము సమీపంలో, ప్రత్యేక స్థలంలో, నిర్దిష్టమైన ఆచార ప్రకారము జంతువును వధ చేయవలెను.

ఐదవదిగా, యాజకులు దహన బలిని అర్పించు బలిపీఠము చుట్టూ ఆ వధింపబడిన ఎద్దు యొక్క **రక్తమును ప్రోక్షింపవలెను** (1:5).

ఆరవదిగా, దహనబలిని తెచ్చిన వ్యక్తి **ఆ పశుచర్మమును ఒలిచి, దాని అవయవములను విడదీయవలెను** (1:6). బలియాగము కొరకు పశువును సిద్ధపరచుట అనునది - వధించుట, చర్మము ఒలుచుట, మరియు వధింపబడిన జంతువును ముక్కలుగా విడదీయుటతో కూడుకొనియున్నది - ఇవన్నీ బలి అర్పించువాని యొక్క బాధ్యత.

**వచనములు 7-9.** ఏడవదిగా, మరియు చివరిగా, గోవుల మందలోనుండి పశువుని అర్పించుట యొక్క మెట్టు ఏమనగా యాజకులు వాస్తవమైన బలిని చేయవలెను. ప్రత్యక్షపు గుడారము యెదుటనున్న (తరువాత మందిరము) బలిపీఠంపై అర్పణను పెట్టుటకు వారు మాత్రమే అధికారం కలిగినవారు.

యాజకుడు ఆ ఎద్దు యొక్క ముక్కలను బలిపీఠంపై పేర్చి వాటిని కాల్చవలెను. అలా చేయుటకు, అతడు ఖచ్చితంగా **బలిపీఠంపై అగ్ని** [ఉన్నదని] నిర్ధారించుకోవలెను; అప్పుడు అతడు **ఆ అగ్నిమీద కట్టెలను** చక్కగా పేర్చవలెను (1:7). చివరిగా, బలి ఇయ్యబడిన పశువు యొక్క భాగములను - **అవయవములు, తల, మరియు క్రొవ్వును**[12] - **కట్టెలపై** పేర్చవలెను (1:8). బలికి దానిని ఇంపైనదిగా చేయునట్లు పశువు యొక్క అనేక భాగాలను - దాని **అంత్రములను** మరియు దాని **కాళ్లను - నీళ్లతో కడుగ** [వలెను] (మురికి మరియు శరీర వ్యర్థాలను తొలగించుటకు) (1:9).

అంతా సిద్ధపరచిన తరువాత, యాజకుడు బలిపీఠంపై మొత్తాన్ని **దహనబలిగా, అగ్ని ద్వారా అర్పణను** అర్పించవలెను. అలాంటి బలిని ఇచ్చుటలో చేసిన ప్రయత్నం యొక్క ఫలమేమనగా, ఈ బలి **యెహోవాకు ఇంపైన సువాసననిస్తుంది** (1:9). ఆ బలి "యెహోవాకు ఇంపైన సువాసనను ఇచ్చినది"[13] అను ఆలోచన పుస్తకము యొక్క మిగతా భాగంలో తరచూ కనుగొనగలము. బలియాగమర్పించే అగ్ని నుండి వచ్చు వాసన దేవునికి ఇంపైనదిగా ఉన్నదని అది సూచిస్తుంది. (బలిపీఠంపై దహనం చేసిన ఒక జంతువు నుండి వచ్చిన వాసనను గూర్చి మన ఆలోచన ఎలా ఉన్నా ఇది మాత్రం నిజం.) వాస్తవానికి, ఆ భాష మానవరూపములో ఉన్నది, అది మానవుల లక్షణాలను దేవునికి ఆపాదించుచున్నది. దాని ప్రాముఖ్యత స్పష్టముగానున్నది: అలాంటి అర్పణలు యెహోవాకు ప్రీతికరము మరియు ఆయనచే అంగీకరింపబడును.[14]

## గొర్రెల మరియు మేకల మందలోని దహనబలి (1:10-13)

**[10]దహనబలిగా అతడు అర్పించునది గొర్రెలయొక్కగాని మేకలయొక్కగాని మందలోనిదైన యెడల అతడు నిర్దోషమైన మగదానిని తీసికొనివచ్చి [11]బలిపీఠపు ఉత్తరదిక్కున యెహోవా సన్నిధిని దానిని వధింపవలెను. యాజకులగు అహరోను కుమారులు బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. [12]దాని అవయవములను దాని తలను క్రొవ్వును విడదీసిన తరువాత యాజకుడు బలిపీఠముమీదనున్న అగ్నిమీది కట్టెలపైని చక్కగా పేర్చవలెను. [13]దాని అంత్రములను కాళ్లను నీళ్లతో కడుగవలెను. అప్పుడు యాజకుడు దానినంతయుతెచ్చి బలిపీఠముమీద దానిని దహింపవలెను. అది దహనబలి, అనగా యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.**

**వచనములు 10-13. గొర్రెలమంద నుండి** జంతువును అర్పించుటకు గల సూచనలు ఎద్దును అర్పించినప్పుడు ఉన్న సూచనలలాగానే ఉన్నాయి. బలిని అర్పించు ఇశ్రాయేలీయుడు తన **గొర్రె** లేదా **మేకల** మందలోనుంది **నిర్దోషమైన మగదానిని** ఏర్పరచుకోవలెను (1:10). అతడు దానిని ప్రత్యేకమైన స్థలములో - **బలిపీఠపు ఉత్తర దిక్కున యెహోవా సన్నిధిని** వధింపవలెను. యాజకులు **దాని రక్తమును బలిపీఠం చుట్టూ ప్రోక్షింపవలెను** (1:11). ఇశ్రాయేలీయుడు ఆ జంతువును **అవయవములుగా విడదీయవలెను**, మరియు అప్పుడు యాజకుడు ఆ వధింపబడిన జంతువును **బలిపీఠముమీద పేర్చవలెను** (1:12). ఎద్దుకు చేసినట్లు, **అంత్రయములను** మరియు **కాళ్లను నీళ్లతో** కడుగ[వలెను]. **బలిపీఠముమీద** బలినంతటిని **పొగలో** దహించుటకు, అప్పుడు యాజకుడు **దానినంతటిని అర్పింపవలెను**. మరలా, దాని ఫలమేమనగా ఆ అర్పణ **యెహోవాకు ఇంపైన సువాసనను** ఇచ్చును (1:13).

## పక్షి జాతిలోని దహనబలి (1:14-17)

**[14]యెహోవాకు దహనబలిగా అర్పించునది పక్షి జాతిలోనిదైనయెడల తెల్ల గువ్వలలోనుండిగాని పావురపు పిల్లలలో నుండిగాని తేవలెను. [15]యాజకుడు బలిపీఠము దగ్గరకు దాని తీసికొనివచ్చి దాని తలను త్రుంచి బలిపీఠముమీద దాని దహింపవలెను, దాని రక్తమును బలిపీఠము ప్రక్కను పిండవలెను. [16]మరియు దాని మలముతో దాని పొట్టను ఊడదీసి బలిపీఠము తూర్పుదిక్కున బూడిదెను వేయుచోట దానిని పారవేయవలెను. [17]అతడు దాని రెక్కలసందున దాని చీల్చవలెనుగాని అవయవ విభాగములను విడదీయకూడదు. యాజకుడు బలిపీఠముమీద, అనగా అగ్ని మీది కట్టెలపైని దానిని దహింపవలెను. అది దహనబలి, అనగా యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.**

వారి యొక్క పశువులమందలోనుండి గాని గొర్రెలమందలోనుండి గాని మృగమును అర్పించుటకు బదులు "పక్షులను" అర్పించువారికొరకు కొన్ని సూచనలను ఇచ్చుటతో ఈ అధ్యాయము ముగించబడుతుంది.

"ఎవరైనా దహనబలి అర్పించుట కొరకు పక్షిని ఎందుకు ఎన్నుకుంటారు?", అని ఒకడు ఆశ్చర్యపడవచ్చు. ఈ వాక్యభాగం ఆ ప్రశ్నకు జవాబునియ్యదు, తరువాత పేదవారు తక్కువ ఖరీదైన అర్పణలు చేయుటకు దేవుడు అనుమతించెను అని పాపపరిహారార్థపు బలికి (5:7, 11) సంబంధించిన నియమం సూచిస్తుంది. యెహోవాకు దహనబలి అర్పించాలని ఆశ కలిగిన ఒక ఇశ్రాయేలీయుడు ఎద్దునోలేదా గొర్రెపిల్లనో భరించలేకపోతే, దానికి బదులు పక్షిని అర్పించుట ద్వారా ఆలాగు చేయుటకు సాధ్యపరచవలెనని ఈ నియమాలు ఉద్దేశింపబడినట్లుగా తెలుస్తుంది.[15]

**వచనము 14.** ఒకడు బలి అర్పించుటకు పక్షిని ఎన్నుకొనిన యెడల, వాడు **తెల్ల గువ్వలను** లేదా **పావురపు పిల్లలను** తేవలసినదిగా శాసనాలు నిర్దేశిస్తున్నాయి.[16] అలాంటి అర్పణను చేయుటకు ఎన్ని పక్షులను తేవలెనో అనుదాని గూర్చి ఏమి చెప్పలేదు. స్పష్టంగా, అతడు భరించగలిగినది ఒకటే అయితే ఆ ఒక పక్షిని అర్పణగా తేవచ్చును.

**వచనములు 15-17.** ఈ అధ్యాయములో ముందు చెప్పబడిన వాటికన్నా ఈ సూచనలు వ్యత్యాసమైనవి, ఇక్కడ అర్పణను తెచ్చు వ్యక్తి పక్షి లేదా పక్షులను తెచ్చును, అర్పణకు సంబంధించి ప్రతిదీ **యాజకుడు** చేయును. **దాని తలను త్రుంచి** మరియు **దాని రక్తమును బలిపీఠము ప్రక్కన** పిండవలెనని (1:15); **దాని పొట్టను** (పక్షి యొక్క మలము నిల్వ ఉండే సంచి లాంటి ప్రదేశము) మరియు **దాని ఈకలును** ఊడదీసి (1:16); మృతదేహాన్ని రెండు ముక్కలుగా విభజించకుండా **దాని రెక్కలను . . . చీల్చవలెను**; మరియు అప్పుడు **యెహోవాకు ఇంపైన సువాసనగల హోమమగునట్లు** బలిపీఠముమీద దానిని దహించవలెను (1:17) అని అతడు సూచింపబడినాడు.

లేవీయకాండము 6:8-13 ఈ సూచనలకు జతచేయబడినది, అక్కడ యాజకులు దహన బలి యొక్క బూడిదను "పాళెము వెలుపలనున్న" "పవిత్ర స్థలములో" పారవేయవలెను అని చెప్పబడింది. ఇతర అర్పణలవలె కాకుండా, యాజకులు దహనబలుల నుండి ఎటువంటి ప్రయోజనము పొందలేదు (ఎముకలు మినహా), ఎందుకనగా అవి బలిపీఠముమీదనే దహింపబడేవి.

## దహనబలి యొక్క ప్రాముఖ్యత

దహనబలి అనునది దేవుని ముందు ఒకని యొక్క పూర్తి విధేయతను చూపుతుంది మరియు ఆయన దైవిక దీవెనలకు నివేదికగా పనిచేస్తుంది. దహనబలి అనునది అర్పించువానికి "ప్రాయశ్చిత్తముకు" (1:4) దారి తీస్తుంది; మరియు, సరిగ్గా అర్పించునప్పుడు, అవి "యెహోవాకు ఇంపైన సువాసనగా" ఉంటుంది (1:9, 13, 17). అవి యెహోవాను ప్రీతిపరచును మరియు బలి అర్పించువానిని ఆయన అంగీకరించేలా చేయును.

ఇతర విధములైన బలులు కూడా ప్రాయశ్చిత్తమును మరియు "యెహోవాకు ఇంపైన సువాసనకు" దారితీయును. అయితే, దహనబలి మాత్రమే యెహోవాకు అర్పించువానియొక్క పూర్తి అంకితభావాన్ని సూచిస్తున్నట్లు తెలుస్తుంది.

ప్రభువుకు తమ్మును తాము పూర్తిగా ఇవ్వవలెను అని క్రైస్తవులకున్న యేసు యొక్క పిలుపును దహనబలి ముందుగానే సూచిస్తున్నది (మత్తయి 6:33; 16:24; రోమా. 12:1, 2 చూడండి). నులువెచ్చని అనుచరులతో యేసు ఎప్పుడూ సంతోషించలేదు. మన జీవితమందంతటా మనలను దహించే భక్తితో, ఆయనకు పూర్తిగా ఇవ్వవలసినదిగా ఆయన మనలను అడిగెను.

లేవీయకాండములోని మరియు పాతనిబంధనలోని ఇతర వాక్యభాగాలు దహనబలిని గూర్చిన మన అవగాహనను పెంచుతాయి. లేవీయకాండము 22:17-19లో, ఇది మ్రొక్కుబళ్లతోను (మ్రొక్కుబడి యొక్క నేరవేర్పు) మరియు స్వేచ్ఛార్పణలతోను సంబంధం కలిగియుంది. అనుదిన బలులను, విశ్రాంతిదినమున, నెలవారీ వేడుకల్లో, మరియు వార్షిక పండుగలలో దహనబలులు యాజకులచే చేయబడాలని సంఖ్యాకాండము 28 మరియు 29లోని సూచనలు అవసరపడుతున్నాయి. కొన్నిసార్లు దహనబలి యెహోవా యొక్క ప్రత్యేక అభ్యర్థనలతో పాటు కలిపి చేస్తారు (1 సమూ. 13:12; 2 సమూ. 24:21-25; కీర్తనలు 66:13-20).

## అన్వయము

### దహనబలి: "ప్రభువా, నేను ఎలా ఉన్నాను?" (అధ్యా. 1)

క్రీస్తు యొక్క బహుముఖ దృక్కోణమును లేవీయకాండము ఛాయారూపములో[17] ప్రదర్శిస్తుంది. ఆయన మన ప్రధాన యాజకుడు. లేవీయకాండములో ఆదేశించబడిన వివిధ అర్పణలలో ఆయన కూడా ఒక బలియే. లేవీయకాండములోని ప్రతీ అర్పణకు మూడు భాగములు కలవు: (1) అర్పించువాడు: ఇశ్రాయేలీయుడు; (2) యాజకుడు: మధ్యవర్తి మరియు తన సహోదరునితో పాలుపంచుకునేవాడు; మరియు (3) అర్పణ.

లేవీయకాండములో ఐదు వివిధ బలులను గూర్చి చెప్పబడింది. ఈ బలులలో క్రీస్తును అనేక పాత్రలలో చూడవచ్చు.

ఆయనే అర్పించువాడు (హెబ్రీ. 5:5-9). మానవుని వలె దేవుని చిత్తము చేయుటకు క్రీస్తు వచ్చెను. ఒక ఇశ్రాయేలీయుని వలె ఆయన అదే నియమం క్రింద (మోషే నియమం) ఉండెను (గలతీ. 4:4). ఇశ్రాయేలీయుడు చేసినట్లే ఆయన ధర్మశాస్త్రం యొక్క అవసరాలను తీర్చవలసి వచ్చింది. ఒకేఒక్క మినహాయింపు ఏమనగా ఆయన పాపములేనివాడు (హెబ్రీ. 4:15).

ఆయన యాజకుడు (హెబ్రీ. 7:24, 25). ఈ బలులు మనకొరకున్న ఆయన పనిని సూచిస్తాయి మరియు మన మధ్యవర్తిగా ఆయన ఎలా ప్రవర్తించెనో చూపిస్తాయి. మెల్కీసెదెకు ఆజ్ఞ ప్రకారము క్రీస్తు అధికారిక మరియు అర్హత కలిగిన సామర్థ్యం కలిగినవాడు (హెబ్రీ. 7:11), మరియు ఆయన తన ప్రజల పక్షమున విజ్ఞాపనము చేయుటకు ఆయన నియమింపబడెను.

ఆయన అర్పణయైయున్నాడు (యోహాను 1:29). క్రీస్తు యొక్క పని మరియు పాత్ర వాస్తవమైన బలిగా మనము చూడగలము. రక్తపు బలులలో, దోషములేని వివిధ జంతువులను మరియు పక్షులను ఉపయోగించుట అను భావం అపరాధము కొరకు నిర్దోషి వధింపబడుట అనే ఆలోచన. యేసు నిరోదషమును, కలంకములేని గొర్రె పిల్లగా

(యోహాను 1:29), అపరాధము చేసిన మానవాళి కొరకు వదించబడెను (మత్తయి 20:28; రోమా. 3:9-18, 23).[18]

*ప్రాముఖ్యత* (1:2-4, 10, 14). బలులలో దహన బలులు సర్వసాధారణమైనవి. దహనబలికి నోవహు (ఆది. 8:20) మరియు అబ్రాహాము (ఆది. 22:1-14) వంటి పితరుల యొక్క తరములో చరిత్ర ఉంది. ఈ బలులలో ఒకటి కూడా అర్పించకుండా గుడారములో ఒక్క దినము కూడా జరిగేది కాదని లేవీయకాండము సూచిస్తుంది (లేవీ. 6:9-12).

ఈ సాధారణ అర్పణ యొక్క స్వభావం రెండు లక్షణాలలో కనిపిస్తుంది. మొదటిది, అది ప్రాయశ్చిత్తముతో కూడుకొనియున్నది. 1:4లో "ప్రాయశ్చిత్తము కలుగుట" అని అనువదించబడిన హెబ్రీ పదమునకు అర్థము "సంతృప్తిపరచుట." ఈ అర్పణ నిబంధన ద్వారా దేవుని యొక్క అవసరాలను తృప్తిపరచినది మరియు యెహోవా సన్నిధిని అర్పణచేయువాడు అంగీకరింపబడుటకు అనుమతించింది.[19]

రెండవది, ఈ బలికి సంబంధించి పేర్కొనబడినది "ఇంపైన సువాసన," ఇది ప్రాముఖ్యమైనది. అనేక బలులలో తీసుకున్న స్వభావము లేక రూపము బలిలోని ఏ విషయము దేవుని ఎక్కువ ఆసక్తి పరచినదో తెలియజేసేవి. ఉదాహరణకు, పాపపరిహారార్థపు బలిలో, ప్రాయశ్చిత్త దినమున, పస్కా పండుగ యొద్ద, మరియు ఇతర సందర్భాలలో, దేవుని దృష్టి రక్తం మీద ఉన్నది. "నేను ఆ రక్తమును చూచి మిమ్మును దాటిపోయెదను" (నిర్గమ. 12:13) అను దైవిక వాక్యములో ఇది వక్కాణించబడింది. అయితే, దహించబడిన బలులకు సంబంధించి, ఆలాగే అతిపరిశుద్ధ స్థలంలో అర్పింపబడిన దానియొక్క ధూపమునకు సంబంధించి, దృష్టి వాసన మీద ఉన్నది: అలాంటి సువాసనల ద్వార దేవుడు ఆనందించును.

*వెల* (1:2, 3, 10, 14). వారి యొక్క స్వంత ఆర్థిక స్థాయిలో బలులలో పాలుపొందుటకు ప్రతివానిని అనుమతించుట ద్వారా ఇశ్రాయేలీయుల మధ్య కొన్ని సామాజిక మరియు ఆర్థిక వ్యత్యాసాలు దేవుడు గుర్తించెను. అయితే, ప్రతీ ఇశ్రాయేలీయుడు, కఠినమైన అవసరాలను తీర్చవలెను, దీని మూలసూత్రాలు వారికి అవసరమైన పాఠాలు నేర్పించాయి.

మొదటిది, అర్పించుటకొరకున్న జంతువు వారి స్వంత పశువులమంద లేదా గొర్రెలమందలోనిదై యుండవలెను. వారికి వెలనిచ్చే వారి స్వంత జీవనాధారములోనుండి వారు కొంత మొత్తమును ఇయ్యవలెను. వేట సమయములో వారు పట్టుకొనిన దానిని కూడా బలి అర్పించుటకు వారు అనుమతించబడలేదు.

రెండవది, అది మగ జంతువైయుండవలెను. ఆడవి పునరుత్పత్తి కొరకు అవసరమైనవి గనుక జాతులలో మగవి బలమైనవి, అయినను వారు మరింత సులభంగా బలి అర్పించేవారు.

మూడవది, అర్పణనిచ్చే జంతువు "పవిత్రమైన" జంతువుల జాబితాలోనిదై యుండవలెను. అది ఇశ్రాయేలీయులు మాత్రమే తినకూడనదై అయ్యుండకూడదు.

నాల్గవది, అది లోపములేనిదై యుండవలెను. ఆయనకు రోగము కలిగినదానిని, కుంటిదానిని, గ్రుడ్డి జంతువులను బలిగా అర్పించునందుకు తన ప్రజలను దేవుడు తిరస్కరించినట్లు తరువాత మనం మాలాకీలో చూస్తాము (మలాకీ 1:6, 13, 14).

అందువలన, ఇక్కడ, ఒక వ్యక్తి యొక్క స్వేచ్ఛా ఇష్టంలోనుండి బలిని అర్పించవలెను ఎందుకనగా బలి అర్పించువాడు దేవునికి ప్రీతికరమైయుండాలి మరియు వ్యక్తిగతముగా వానికి వెలనిచ్చే - ఉత్తమమైనది మరియు అత్యంత సంపూర్ణమైన దానిని తన యొక్క దేవునికి ఇయ్యవలెను.

*పాలుపొందుకొనుట* (1:4-6). వేరేదానిలో కన్నా కూడా, ఈ అర్పణలో, ఆరాధికుడు తనను తాను బలి అర్పించుటలో ఎక్కువగా పాల్గొనును. అతడు బలిని అర్పించు జంతువు యొక్క తలమీద తన చేతినుంచవలెను, ఇతర వాక్యభాగాలలో ఇది అంకిత భావమును మరియు సమర్పణను గూర్చి ప్రస్తావిస్తుంది. వధించుటకు యాజకుని అనుమతించుటకు బదులు ఆ జంతువును తనంతటతానే వధింపవలెను. అతడు చర్మమును ఒలవవలెను కానీ ఆ చర్మమును యాజకుడు తీసికొనుటకు అనుమతించబడెను (7:8). అతడు దానిని వివిధ అవయవములుగా విడదీయవలెను. ఈ సందర్భములో మాత్రమే బలిలో యాజకుడు పాలుపంచుకొనును. ఆరాధికునిచే ఆ జంతువు అతనికి ఇయ్యబడినప్పుడు అగ్ని సిద్ధపరచబడియుండవలెను మరియు నీళ్లతో దాని అంత్రయములను కాళ్లను కడుగవలెను, బలిపీఠము చుట్టూ ఆ రక్తమును ప్రోక్షింపవలెను, మరియు అగ్నిమీద దాని అవయవములను పేర్చవలెను.

ఇవన్నీ చేయుటలో ఉన్న ఆరాధికుని యొక్క ప్రాముఖ్యతను గూర్చి వాక్యభాగంలో ఏ వ్యాఖ్యానము చేయలేదు. అయితే, బలియాగంలో తన పాలుపొంపులను పరిశీలించుట ద్వారా ఒక పాఠమును మనము తీయగలము అదేమనగా ఆరాధన అనునది పాల్గొనే చర్య మరియు నిష్క్రియమైనది కాదని దేవుడు ఎల్లప్పుడూ ఆశించాడు.

*పూర్ణ హోమము* (1:8, 9, 12, 13). ఈ అర్పణను గూర్చి చివరి లక్షణము ఏమనగా జంతువు మొత్తం అగ్నిలో దహింపబడవలెను. దహనబలి అనునది అత్యంత సామాన్యమైన బలి మాత్రమే కాదు, అది ప్రతీరోజు చేయవలసి ఉంది, కానీ ఆ బలి బూడిద అయ్యేంత వరకు దహింపబడాలి. అప్పుడు తరువాత రోజు ఉదయం యాజకునిచే ఆ బూడిద పారవేయబడవలెను.

దీని యొక్క ప్రాముఖ్యత కొన్ని ఇతర బలులకు భిన్నంగా కనిపిస్తుంది, వాటిలో యాజకుడు మరియు ఆరాధికుడు అర్పించబడిన మాంసము లేదా నైవేద్యము యొక్క ఒక భాగమును తినవలెను (6:16, 18, 26 చూడండి). అయితే, దహనబలి అనునది అంకితభావము మరియు సమర్పణ యొక్క బలి, దాని దహనము నుండి వచ్చు ఇంపైన సువాసన ద్వారా యెహోవా మాత్రమే ఆస్వాదించడం జరుగుతుంది. అందువలన, బలి మొత్తం దేవుని కొరకు వినియోగించబడుతుంది.

*యేసుక్రీస్తు, నిజరూపం.* ఈ అర్పణలో యేసు యొక్క దృష్టి - రక్తము, నిర్దోషత్వం, జీవితమును అర్పించుట అనే ఆలోచనలపై సూచిస్తుండగానే - ఆయన సంపూర్ణత మీద మరింత కేంద్రీకృతమై ఉన్నది. మనం ఇలాగు చదువుతాము,

> కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు, ఈలాగు చెప్పుచున్నాడు, "బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక *శరీరమును* అమర్చితివి; పూర్ణహోమములును పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవికావు. అప్పుడు నేను

గ్రంథపుచుట్టలో నన్నుగూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని." పైనున్నవి చెప్పిన తరువాత, "బలియు అర్పణయు పూర్ణహోమములును పాపపరిహారార్థబలులను నీవు కోరలేదు, నీవు వాటిని ఇష్టపడలేదు" (ధర్మశాస్త్రము ప్రకారము అర్పించబడేవి), అప్పుడు ఆయన ఇలా చెప్పెను, "ఇదిగో నీ చిత్తము నెరవేర్చుటకు నేను వచ్చియున్నాను." రెండవది స్థాపించుటకు మొదటిదానిని తీసివేసెను. యేసుక్రీస్తు యొక్క *శరీరము* ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము (హెబ్రీ. 10:5-10; వక్కాణం చేర్చబడెను).

క్రొత్తనిబంధనలో కనబడే యేసుకు సంబంధించిన "శరీరమును" గూర్చిన అనేక వాక్యభాగాలను ఈ భాగం మనకు గుర్తుచేస్తుంది. అయితే, పౌలు, "క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను. ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి" (ఎఫెసీ. 5:2), అని చెప్పినప్పుడు, క్రీస్తు అర్పణ యొక్క సంపూర్ణతపైన అతడు వాస్తవముగా దృష్టి పెట్టెను. తండ్రికి ఆయన యొక్క శరీరమును అర్పించుకొనుటలో క్రీస్తు యొక్క సంపూర్ణత దేవునికి ఇష్టమైనది.

*ముగింపు*. మనము సంపూర్ణముగా దేవునికి అర్పించుకొనుచున్నామా? రోమాలో ఉన్న క్రైస్తవులకు పౌలు ఇలా చెప్పెను, "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా. 12:1). పాపపరిహారార్థబలిగా యేసును మనకొరకు అర్పించుట అను దేవుని యొక్క అర్పణకు అంకితభావముతో మరియు సేవతో మనంతట మనము అర్పించుట అను మన అర్పణకు వ్యత్యాసమున్నది. ధర్మశాస్త్రం క్రింద ఆరాధించువానియొక్క కార్యకలాపంలో ఉన్నట్లుగానే, ఆయన కొరకున్న మన సేవలో నిష్క్రియంగా కాకుండా చురుకుగా ఉండాలని దేవుడు మననుండి ఆశించుచున్నాడు. లేవీయకాండము నుండి వచ్చిన ఈ సమాంతరాలు మన జీవితాల్లో ఈ విషయాన్ని చూచుటకు సహాయపడును గాక. Max Tarbet

---

సూచనలు

[1]పుస్తకంలోని ఈ భాగాన్ని సంగ్రహించుచున్న లేవీయకాండము 7:37, 38, ఆరు రకాల బలులను జాబితా చేస్తూ, ఇక్కడ జాబితా చేయబడిన వాటికి "ప్రతిష్టితార్పణమును" చేరుస్తుంది. (7:37, 38 పైనున్న వ్యాఖ్యలు చూడండి.) [2]సారాంశములో, ఏడు అధ్యాయాల యొక్క రెండు విభాగాలు, 1:1-6:7 మరియు 6:8-7:36, ప్రతిదీ అదే క్రమములో అదే ఐదు అర్పణలను గూర్చి చెప్తుంది. R. K. Harrison ఈ వ్యత్యాసాన్ని సూచించాడు: మొదటిలో "ఆచార సూచనలు [ఇశ్రాయేలీయులు] అర్పణలు చేయవలెనని వారియొక్క దృష్టికోణము నుండి వివరించబడినది," మరియు రెండవదిగా "పలు బలులు యాజకులు వాటిని చేయవలెను అని కథనం వివరించింది" (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 39). [3]ప్రత్యక్షపు గుడారము నిలబెట్టుటకు ముందు కూడా, బలుల ద్వారా ఇశ్రాయేలీయులు యెహోవాను ఆరాధించిరి, ఎక్కువగా లేవీయకాండము

1:1-6:7లో దేవునిచే ఇయ్యబడిన నియమాలు కలిగిన అదే విధమైన బలులను అర్పించిరి. [4]George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible (Philadelphia: Westminster Press, 1981), 12. [5]"యూదామతం ప్రారంభములో, రబ్బీలు కొన్నిసార్లు *Torat Kohanim* ('యాజకుల యొక్క Torah')" పుస్తకాన్ని నియమించారు. (John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays [San Francisco: Harper & Row, 1988], 157.) [6]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 4. [7]ఉదాహరణకు, 4:1; 5:14; 6:1, 8, 19, 24; 7:22, 28, 38 చూడండి. లేవీయకాండము చివరి పదిహేడు అధ్యాయాల్లో పదహారవ అధ్యాయం, "యెహోవా మోషేతో మాట్లాడెను," అనుదానితో ప్రారంభమవుతుంది. [8]నిర్గమకాండము 40:2 "ప్రత్యక్షపు గుడారమును" మందిరము"తో గుర్తిస్తుంది (నిర్గమ. 40:22, 24, 29-32, 34, 35 చూడండి). "సమాజముగా కూడుకొను గుడారము" అను వ్యక్తీకరణ ప్రత్యక్షపు గుడారము ఏర్పాటు చేయకముందు ప్రత్యక్షపు గుడారము పూర్తి అయ్యేంత వరకు యెహోవా మోషేతో మాట్లాడిన స్థలముగా సహాయపడిన తాత్కాలిక గుడారమునకు సూచనగా ఉపయోగించబడింది (నిర్గమ. 33:7-11). Coy D. Roper, *Exodus*, Truth for Today Commentaryలో "గుడారము"ను గూర్చి చర్చించబడింది (Searcy, Ark.: Resource Publications, 2008), 543. [9]Leonard J. Coppes, "קָרַב," in *Theological Wordbook of the Old Testament*, ed. R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke (Chicago: Moody Press, 1980), 2:813. హెబ్రీ పదమైన కోర్బాను గ్రీకులోకి అనువదించబడింది, అది మార్కు 7:11లో కనుగొనబడింది. నావలన నీకు ప్రయోజనమగునది ఏదో అది "కోర్బాను," లేదా "దేవార్పితము" అని చెప్పుటతో యూదా నాయకులు వారి తల్లిదండ్రులకు సహాయపడుటలో తప్పించుకొనుటకు ప్రయత్నించుచున్నారని యేసు అక్కడ చెప్పుచున్నాడు. (Sellers S. Crain, Jr., *Matthew 14-28*, Truth for Today Commentary లో "కోర్బాను" అనునది చర్చించబడింది [Searcy, Ark.: Resource Publications, 2011], 43.) [10]James E. Smith, *The Pentateuch*, 2nd ed., Old Testament Survey Series (Joplin, Mo.: College Press Publishing Co., 1993), 358. చర్మము తప్ప జంతువు యొక్క ప్రతి అవయవము బలిపీఠముమీద దహింపవలెను. ఆరాధికుడు ఆ జంతువు యొక్క చర్మమును ఊడదీయవలెను (1:6), మరియు దహనబలి ఏ యాజకుడు అర్పించునో ఆ పశువు అతనిదగును (7:8).

[11]అక్షరార్థమైన కప్పు అని అర్థమునిచ్చే పదము పాతనిబంధనలో ఉపయోగించబడలేదు అని R. Laird Harris చెప్పారు మరియు "విమోచన" అను అర్థమిచ్చు అదే అక్షరాల [כֹּפֶר, *కోపర్]* యొక్క నామవాచకం నండి ఈ క్రియను ఉత్పన్నము చేయుటకు హెబ్రీ వ్యాకరణం ఉత్తమము అని చెప్పుచున్నాడు (సంఖ్యా. 35:31; యెషయా 43:3) (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 538). [12]"క్రొవ్వు" అనునది పశువులలో మరియు గొర్రెల యొక్క మూత్రపిండముల చుట్టూ ఉన్న గట్టి కొవ్వు కణజాలము. "క్రొవ్వునకు" బదులు "బలిసిన" అని కొన్ని అనువాదాలు ఉపయోగించాయి (KJV; NKJV; NIV; NJB; NLT). [13]"మంచి వాసన" (KJV); "ఇంపైన సువాసన" (NKJV); "యెహోవాకు ప్రీతికరమైన సువాసన" (NIV); "ఇంపైన వాసన కలిగిన భక్షణ నైవేద్యము" (REB); "మంచి వాసన కలిగిన బలి" (NAB); and "యెహోవాకు ఇంపైన సువాసనగా దహించబడిన నైవేద్యము" (NJB) అని ఇతర అనువాదాలు కలిగియున్నవి. [14]"బలి యొక్క సువాసన చిత్రీకరించుటలో . . . దేవునిచే అర్పణ అంగీకరింపబడునట్లు దేవునిచే వాసన పసిగట్టబడినది," అని Harris చెప్పారు. "ఈ అధ్యాయములో బలి యొక్క పని . . . దేవుని అనుగ్రహాన్ని, మరియు కనికరమును పొందుటే," అని Everett Fox చెప్పారు. (Everett Fox, *The Five Books of Moses*, The Schocken Bible, vol. 1 [New York: Schocken Books, 1995], 512.)

[15]"గోవులమంద" లేదా "గొర్రెలమంద"లోనుండి అర్పణను అర్పించుట అనునది ఒకని స్వంత పశువులమందను మరియు గొర్రెలమందను సూచిస్తుంది, అతడు భూస్వామి అని కూడా అది సూచింపవచ్చు. దహనబలిని అర్పించుటకు పశువులమందలు గాని గొర్రలమందలు గాని లేనివారి పరిస్థితి ఎలా? వారు ఎద్దునుగాని లేదా గొర్రెపిల్లను గాని కొనుక్కోవచ్చు; లేదా, ఒక జంతువును కొనుటకు వారికి సామర్థ్యం లేకపోతే, వారు తెల్ల గువ్వను గాని పావురమును గాని కొనవచ్చును. ఇశ్రాయేలులో వారు ఒకదానిని కలిగియున్నట్లైతే కూడా, ఒక ప్రధాన జంతువును వధించుటకు సామర్థ్యము లేని వ్యక్తులు కలరు. అలాంటి పేద ప్రజల కొరకు, పక్షులను కూడా అర్పించవచ్చని చట్టం అనుమతించింది . . . ," అని Harrison వ్రాసారు (Harrison, 47-48). [16]చాలా లేదా ఎక్కువ ఇతర పక్షులు అపవిత్రంగా భావించబడినవి (11:13-19 చూడండి). [17]ఒక వస్తువుకు నమూనా చేసినట్లు ఒక రకం మరియొక వ్యతిరేకరకమునకు అనుగుణంగా ఉంటుంది: ఒక నమూనా పూర్తైన వస్త్రాన్ని ముందే సూచిస్తుంది. అయితే, దాని నమూనా కన్నా వస్త్రము గొప్పదైనది వలె, క్రీస్తు (వ్యతిరేక రకము) ద్వారా మన రక్షణ మార్గము కొరకున్న దేవుని యొక్క క్రొత్తనిబంధన ప్రణాళిక పాతనిబంధన బలియాగ పద్ధతి (రకము) కన్నా "ఉత్తమమైనది." (హెబ్రీ. 7:22; 8:6; 10:1 చూడండి.) [18]Andrew Jukes, *The Law of the Offerings* (Grand Rapids, Mich.: Kregel Publications, n.d.), 44-45. [19]1:4లో ప్రాయశ్చిత్తార్థ సందర్భములో "అంగీకరింపబడును" అను వాక్యమును Septuagint మరియు Vulgate కలిగియున్నవి. (Ibid. 58-59.)